క్లుప్తంగా

ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు విరాళం


టీటీడీ ఈఓ ధర్మారెడ్డికి డీడీ అందిస్తున్న సంస్థ ప్రతినిధి

తిరుపతి(అలిపిరి): భువనేశ్వర్‌కు చెందిన బల్భద్ర డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గురువారం ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం అందించింది. ఈ మేరకు సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర తిరుపతిలోని పరిపాలన భవనంలో టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డికి డీడీ అందించారు.

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూ కాంప్లెక్స్‌లో 4 కంపార్ట్‌మెంట్లు నిండాయి. మంగళవారం అర్ధరాత్రి వరకు 61,087 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 22,530 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారికి కానుకల రూపంలో హుండీ ద్వారా రూ.4.34 కోట్ల ఆదాయం వచ్చింది. టైం స్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. టికెట్లు లేని వారికి 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ టికెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనమవుతోంది.

ఎల్‌ఎల్‌ఎమ్ ఫలితాల విడుదల

తిరుపతి సిటీ : ఎస్వీయూ పరిధిలో ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన ఎల్‌ఎల్‌ఎమ్ నాలుగో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఆన్‌లైన్‌లో గురువారం విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ దామ్లా నాయక్ తెలిపారు. విద్యార్థులు ఫలితాల కోసం వర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

తిరుపతి కలెక్టర్‌గా ప్రవీణ్‌కుమార్



తిరుపతి అర్బన్: తిరుపతి జిల్లా కలెక్టర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రవీణ్‌కుమార్ నియమితులయ్యారు. గురువారం ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.2006 బ్యాచ్‌కి చెందిన ప్రవీణ్‌కుమార్ వివిధ జిల్లాల్లో పలు హోదాల్లో పనిచేశారు. ప్రస్తుతం ఏపీఐఐసీ ఎండీగా పనిచేస్తూ కలెక్టర్‌గా తిరుపతి బదిలీ అయ్యారు.

ముగిసిన విరించి 2కే 24

తిరుపతి సిటీ : శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో రెండురోజులుగా నిర్వహిస్తున్న విరించి 2కే24 గురువారం ఘనంగా ముగిసింది. కార్యక్రమంలో సుమారు 450మంది విద్యార్థినులు పలు పోటీలలో పాల్గొన్నారు.

ఎండల్లో ఏడి‘పింఛెన్’!

‘కష్టం తెలియకుండా పింఛన్ అందుకునే మాతో కన్నీళ్లు పెట్టించారు.. వలంటీర్ల చేతులమీదుగా ఒకటో తేదీన ఇంటి వద్దనే నగదు తీసుకునే మమ్మల్ని సచివాలయాలకు రప్పించారు.. వేకువనే డబ్బులు అందుకునే మాతో పడిగాపులు కాయించారు.. తీవ్రమైన ఎండల్లో మమ్మల్ని ఏడిపించారు.. కాటి కాళ్లు చాపుకున్న వయసులో మమ్మల్ని ఇబ్బంది పెట్టిన చంద్రబాబుకు మా ఉసురు తగులుంది.. రాబోయే ఎన్నికల్లో ప్రజా తిరస్కరణ ఎదురవుతుంది.. ఆయన అక్కసుకు మమ్మల్ని బలి పెట్టినందుకు తగిన శాస్తి తప్పక జరుగుతుంది’ అంటూ అవ్వాతాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

- పెన్షనర్లకు చంద్రగ్రహణం
- బాబు అక్కసుకు అవ్వాతాతలు బలి
- సచివాలయాల వద్ద తప్పని పడిగాపులు

ఓటుతో బుద్ధి చెబుతా



ఒకప్పుడు చంద్రబాబు పాలనలో మేము పడిన బాధలు అన్నీ ఇన్నీ కావు. ఇప్పుడు అధికారంలో లేకపోయినా మళ్లీ మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు. ఈ వయసులో సచివాలయానికి వెళ్లి పింఛన్ తీసుకోవాలంటే చాలా అవస్థగా ఉంది. ఈ ఎండలో చీర కొంగు పైన కప్పుకుని అక్కడ పడిగాపులు పడాలంటే నరకం కనిపించింది. మా ఊర్లో వీధి ప్రచారానికి వచ్చే టీడీపీ నాయకులను దీనిపై తప్పకుండా నిలదీస్తా. మా జగన్ మనవడు ముఖ్యమంత్రిగా వచ్చాక హాయిగా ఇంటి కాడనే పింఛన్ తీసుకుంటున్నాం. ఆ చంద్రబాబు మాకు వద్దనే వద్దు. ఆయనకు ఓటుతో బుద్ధి చెబుతా. కలకాలం జగన్‌బాబు పార్టీ ఉంటేనే మాకు మేలు జరుగుతుంది.

- బందిలి నాగమ్మ, గొల్లపాళెం, వాకాడు మండలం

ఉదయం నుంచి ఎదురుచూపులే; కావలి చెంగమ్మ వృద్ధురాలు; గొల్లపాళెం.



పింఛన్ కోసం సచివాలయం వద్ద గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎదురు చూస్తూనే ఉన్నా. నడవలేని స్థితిలో ఉన్నప్పటికీ పింఛన్ ఇవ్వడం ఆలస్యం చేశారు. సచివాలయంలో జనం ఎక్కువగా ఉండడం వల్ల నా వంతు వచ్చే సరికి దాదాపు 12 గంటలు పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఎప్పుడు పింఛన్ తీసుకుని ఇంటి పోవాల? ఎండకాలం బయట కాసేపు తాళలేకపోతున్నాం. అలాంటిది గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. దీనంతటికీ కారణమైన చంద్రబాబుకు మా ఉసురు తప్పకుండా తగులుతుంది. మమ్మల్ని కన్నీరు పెట్టించినందుకు ఆయన కూడా అనుభవిస్తారు.

- కావలి చెంగమ్మ, గొల్లపాళెం, వాకాడు మండలం

చంద్రబాబు వల్లే కష్టాలు



వలంటీరు నెలనెలా ఇంటికి వచ్చి పింఛన్ డబ్బులు ఇస్తా ఉండేవారు. ఆ చంద్రబాబుకు ఏం పోయేకాలమొచ్చిందో తెలియదు కానీ, వాళ్లని రానీయకుండా చేశాడు. దీంతో మా ఊరి నుంచి 20 కిలోమీటర్ల దూరంలోని వేణుంబాక సచివాలయానికి మండుటెండలో వెళ్లి పెన్షన్ తీసుకోవాల్సి వచ్చింది. మాలాంటి వృద్ధులను ఇంతగా అష్టకష్టాలు పెడుతున్న చంద్రబాబుకు ఓటమి తప్పదు. ఆయన వల్ల మాకన్నీ కష్టాలే.

- వేలూరు రమణమ్మ, తుంగమడుగు, దొరవారిసత్రం మండలం

మా శాపం తగులుతుంది



చిన్న వయసులోనే అంగవైకల్యం వచ్చింది. నడవడం చాలా కష్టం. ప్రతి నెలా మా వలంటీర్ ఇంటికే వచ్చి పింఛన్ ఇచ్చేది. ఈ నెల రాకపోవడంతో మందుల తెచ్చుకునేందుకు ఇబ్బందిగా ఉంది. పింఛన్ డబ్బులు కావాలంటే సచివాలయానికి రమ్మన్నారు. గ్రామంలో కనిపించిన వారందరినీ అడిగా నన్ను కాస్తా ఆ ఆఫీస్ వరకు తీసుకెళ్లమని. చివరకు చేసేది లేక వాకర్ సాయంతో సచివాలయానికి వెళ్లి పెన్షన్ డబ్బులు తీసుకున్నా. మాలాంటి వారిని ఇంతగా ఇబ్బంది పెట్టిన చంద్రబాబుకు పుట్టగతులు ఉండవు. మా శాపం కచ్చితంగా తగులుతుంది.

- కాకర్ల నాగరాజు, వాకాడు

ఫొటోగ్రఫీ.. వీడియోగ్రఫీపై ఉచిత శిక్షణ

చంద్రగిరి :యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ చంద్రగిరిలో ఏప్రిల్ 10వ తేదీ నుంచి 30 రోజుల పాటు పురుషులకు ఉచితంగా ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ పి. సురేష్ బాబు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన తిరుపతి, చిత్తూరు జిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన 19 నుంచి 45 ఏళ్ల వయసు కలిగిన పురుషులు శిక్షణకు అర్హులన్నారు. కనీసం విద్యార్హత 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. శిక్షణ సమయంలో ట్రైనీస్‌కి ఉచిత భోజనం, రాను పోను ఒక్కసారి చార్జీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందిస్తామన్నారు. ఆసక్తిగలవారు ఆధార్, రేషన్ కార్డు జెరాక్స్ కాపీలు, 4 పాసుపోర్టు సైజు ఫొటోలతో సంస్థకి వచ్చి వారి పేరు నమోదు చేయించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, 11–48 ద్వారకానగర్ (రాయల్ విక్టరీ స్కూల్ దగ్గర) కొత్తపేట, చంద్రగిరి. ఫోన్: 79896 80587, 94949 51289, 63017 17672 సంప్రదించాలని సూచించారు.

87.92 శాతం పింఛన్ల పంపిణీ

- ఇప్పటి వరకు నలుగురు వృద్ధుల మృతి

తిరుపతి అర్బన్ : జిల్లాలో శుక్రవారం నాటికి 87శాతం సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. మొత్తం 2,71,477 మందికి గాను 2,38,682 మందికి రూ.72,43,66,000 అందజేశారు. మరో రెండు రోజుల్లో వందశాతం పూర్తి చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. బుధవారం పింఛన్ కోసం వచ్చి ఎండకు తాళలేక ఇద్దరు మృతి చెందడంతో సచివాలయాల వద్ద షామియానాలను ఏర్పాటు చేశారు. క్యూలో నిలబడలేక గురువారం నారాయణవనం మండలం ఏరికంబొట్టుకు చెందిన అప్ప స్వామి, ఏర్పేడు మండలంలో కురసకోల వెంకటరాజు ప్రాణాలు కోల్పోయారు. దీంతో పింఛన్ కోసం మరణించిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. వలంటీర్లను రానీయకుండా అడ్డుకున్న చంద్రబాబుపై మండిపడుతున్నారు.

సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ


మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ ధ్యానచంద్ర

తిరుపతి అర్బన్ : సార్వత్రిక ఎన్నికలను సమష్టి కృషితో సమర్థవంతంగా నిర్వహించాలని ఇన్‌చార్జి కలెక్టర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఎన్నికల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్‌కు సంబంధించి పీఓలు, ఏపీఓల పాత్ర కీలకమన్నారు. అధికారులు టీమ్ వర్క్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు సంబంధించి హ్యాండ్ బుక్ మేరకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ నెల 18వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత నామినేషన్లకు చేపట్టాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. నామినేషన్ వివరాలను పంచాయతీలతోపాటు గ్రామ,వార్డు సచివాలయాలు,ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రచురించాలని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్స్, ఈవీఎంలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. 12వ తేదీన ఈవీఎం ర్యాండమైజేషన్ ఉంటుందని, స్ట్రాంగ్ రూమ్ వద్ద ఈవీఎం భద్రపరచు ప్రాంతంలో తగినంత బందోబస్తు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నియోజకవర్గస్థాయిలో త్వరలో శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని వెల్లడించారు. సమావేశంలో స్మార్ట్ సిటీ జీఎం చంద్రమౌళి, డీఆర్‌ఓ పెంచల కిషోర్, ఈఆర్‌ఓలు అదితీసింగ్, కిరణ్ కుమార్, నిషాంత్‌రెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

వైభవంగా మెట్లోత్సవం


సంకీర్తనలు ఆలపిస్తూ సప్తగిరులను అధిరోహిస్తున్న అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్, అన్నమయ్య వంశస్థులు

తిరుపతి కల్చరల్ : తాళ్లపాక అన్నమయ్య 521వ వర్ధంతిని పురస్కరించుకుని టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో అలిపిరి పాదాల మండపం వద్ద గురువారం వైభవంగా మెట్లోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ ఆకెళ్ల విభీషణశర్మ మాట్లాడుతూ ధర్మమార్గంలో నడుస్తూ జీవితంలో ఒక్కో మెట్టును అధిరోహిస్తూ భగవంతుడిని చేరుకోవడమే మెట్లోత్సవం అంతరార్థమని వెల్లడించారు.పూర్వం నుంచి ఎందరో మహనీయు లు మెట్ల మార్గంలో తిరుమలకు నడిచివెళ్లి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక నుంచి విచ్చేసిన సుమారు 2వేల మందికిపైగా భజన మండళ్ల సభ్యులు, ప్రముఖ సంగీత కళాకారులు భజనల చేసుకుంటూ సప్తగిరులను అధిరోహించి స్వామి వారిని దర్శించుకుంటారని వివరించారు. ఈ క్రమంలో శుక్రవా రం సాయంత్రం తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం ఉంటుందని తెలిపారు. ఈ మేరకు అలిపిరి పాదాల మండపం వద్ద అన్నమాచార్య వంశీయులు ముందుగా మెట్ల పూజ నిర్వహించారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం చేపట్టారు. కార్యక్రమంలో శ్రీగోవిందరాజస్వామి ఆలయ డిప్యూటీ ఈఓ శాంతి, అన్నమాచార్య వంశీయులు తాళ్లపాక హరినారాయణాచార్యులు పాల్గొన్నారు.

ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం


సుగంధ ద్రవ్యాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు

తిరుపతి కల్చరల్ : శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో ఈనెల 9వ తేదీ ఉగాదిని పండుగను పురస్కరించుకొని గురువారం ఉదయం ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. అందులో భాగంగా తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్ర నామార్చన చేపట్టారు.

అనంతరం గోవిందరాజస్వామివారి సన్నిధి, పార్థసారథిస్వామివారి సన్నిధి, ఆండాళ్ అమ్మవారు, కల్యాణ వేంకటేశ్వరస్వామి, శ్రీపుండరీకవల్లి ఆలయ ప్రాంగణం, గోడలు, పై కప్పు, పూజా సామాగ్రి తదితర వస్తువులను పవిత్రజలాలతో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలతో ఆలయం అంతటా ప్రోక్షణం చేసి, భక్తులను స్వామివారి సర్వదర్శనానికి అనుమతించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ శాంతి, ఏఈఓ మునికృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ పాల్గొన్నారు.

నవోదయ ఫలితాల్లో విశ్వం విద్యార్థుల ప్రభంజనం

- ఎంపికైన 39 మంది విశ్వం విద్యార్థులు



ఉత్తమ ప్రతిభతో సీట్లు సాధించిన విద్యార్థులు

తిరుపతి కల్చరల్: జాతీయ స్థాయిలో 2024–25 విద్యా సంవత్సరానికి జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ పరీక్ష ఫలితాల్లో విశ్వం విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో ప్రభంజనం సృష్టించినట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, విశ్వం విద్యాసంస్థల అధినేత ఎన్.విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. ఈ ఫలితాల్లో పి.గంగా జైదీప్‌రెడ్డి, లాస్య, ఎన్.లిఖిత, పి.ఉదయశ్రీ, జి.లక్ష్మి, ఎన్.కేతన్ భాస్కర్, ఎన్.జ్యోత్స్న, ఏ.గౌతంకుమార్, హేమంత్, కేతన్ తదితర 39మంది విశ్వం విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో నవోదయ పాఠశాలల్లో సీట్లు సాధించడం గర్వకారణమని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విశ్వం విద్యాసంస్థల అధినేత ఎన్.విశ్వనాథ్‌రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్‌రెడ్డి, కరస్పాండెంట్ ఎన్.తులసీ విశ్వనాథ్ అభినందించారు. ఎన్.విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ గత 34 ఏళ్లుగా సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు, ర్యాంకులను విశ్వం విద్యార్థులు సాధిస్తున్నట్లు తెలిపారు.

24.74లక్షల పట్టివేత


సీజ్ చేసిన నగదును చూపుతున్న సీఐ జయనాయక్

తిరుపతి క్రైమ్ : తిరుపతి నగరంలోని చిన్న బజారు వీధిలో గురువారం వెస్ట్ పోలీసులు, ఎలక్షన్ స్క్వాడ్ అధికారులు సరైన పత్రాలు లేని రూ.24.74లక్షల నగదు సీజ్ చేశారు. సీఐ జయనాయక్ మాట్లాడుతూ భారీగా నగదు తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో దాడి చేశామన్నారు. బంగారు వ్యాపారి మోహన్ రెడ్డి అనే వ్యక్తి వద్ద నుంచి ఎలాంటి రశీదులు లేని నగదును స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. నగదును ట్రెజరీలో డిపాజిట్ చేసినట్లు చెప్పారు. పట్టుబడిన నగదును సరైన ఆధారాలు చూపించి కోర్టు ద్వారా తీసుకోవాలని మోహన్‌రెడ్డికి తెలిపినట్లు వివరించారు.

పకడ్బందీగా నివేదికలు

తిరుపతి అర్బన్: ఎన్నికలకు సంబంధించి పకడ్బందీగా నివేదికలు ఇవ్వాలని ఇన్‌చార్జి కలెక్టర్ ధ్యానచంద్ర తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఎస్ఎంఎస్ సీజర్ వివరాలు నగదు, లిక్కర్, డ్రగ్స్ తదితర అంశాలకు సంబంధించి సమన్వయంతో నివేదికలు ఇవ్వాలని కోరారు. సీజ్ చేసిన నగదుకు సరైన ధ్రువపత్రాలు ఉంటే తిరిగి ఇచ్చేందుకు త్రీమెన్ కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. సమావేశంలో నోడల్ అధికారులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

వృత్తిలో నైపుణ్యం సాధించాలి



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు

తిరుపతి(అలిపిరి): ఉద్యోగులు వృత్తి నైపుణ్యంపై పట్టు సాధించాలని ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపల్ రమణ ప్రసాద్ అన్నారు. గురువారం తిరుపతిలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ కేటరింగ్ టెక్నాలజీ అండ్ అప్లైడ్ న్యూట్రిషన్'లో కౌటిల్య ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉద్యోగులకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చారు.



వేడుకగా మహా కుంభాభిషేకం

తిరుపతి కల్చరల్: ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వెలసిన తిరుపతి గ్రామదేవత శ్రీతాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయ అధునాతన నిర్మాణంతో పునఃప్రారంభం నేపథ్యంలో గురువారం మహా కుంభాభిషేక మహోత్సవం అత్యంత వేడుకగా చేపట్టారు. అత్యంత ప్రాచీన మైన శ్రీతాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయం మరింత సుందరంగా రాతి శిల్ప కట్టడాలతో నిర్మాణ పనులు పూర్తి చేసుకుంది. అభిజిత్ లగ్నంలో ఉదయం 11.44 గంటలకు అమ్మవారి మహాకుంభాభిషేక మహోత్సవాన్ని వేద పండితులు, అర్చకులు అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాబు యాదవ్, స్థానిక ఆలయాల ఈఓ కె.మమత, పాలక మండలి సభ్యులు సూర్యప్రకాష్, రేవతి, శారదమ్మ, లతమ్మ, కాక్షాయిని దేవి, ప్రసాద్ రాజు, కొత్తపల్లి విజయ్కుమార్, లక్ష్మయ్య, కార్పొరేటర్లు ప్రవల్లికారెడ్డి, రత్నకుమారి పాల్గొన్నారు.



శ్రీతాళ్లపాక పెద్ద గంగమ్మ

నేడు డయల్ యువర్ ఈవో

తిరుమల: టీటీడీ నిర్వహిస్తున్న డయల్ యువర్ ఈఓ కార్యక్రమం శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుపతి టీటీడీ పరిపాలన భవంలోని మీటింగ్ హాల్లో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డికి ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు 0877-2263261 నంబర్ను సంప్రదించాలని టీటీడీ తెలియజేసింది.

రేపు అయోధ్యకాండ అఖండ పారాయణం

తిరుమల: లోకకల్యాణం కోసం శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై ఏప్రిల్ 9వ తేదీ శనివారం 9వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం చేపట్టనున్నారు. ఉదయం 6 నుండి 7.30 గంటల వరకు జరుగనున్న ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. ఎస్వీ వేద వి/జ్ఞాన పీఠం, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం, టీటీడీ వేదపండితులు, టీటీడీ సంభావన పండితులు, శ్రీఅన్నమాచార్య ప్రాజెక్ట్, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

శ్రీరామ కళాశాలలో ఘనంగా తరంగ్



బహుమతులు అందుకున్న విద్యార్థులతో ముఖ్యఅతిథులు

తిరుపతి సిటీ: కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం తరంగ్-2024 పేరుతో కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెంగళూరుకు చెందిన హెక్స్వేర్ కంపెనీ రిక్రూట్మెంట్ హెడ్ సోమ్గట సేన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. శ్రీరామ కళాశాల విద్యార్థులు ప్రతిభావంతులుగా తీర్చదిద్దడంలో కళాశాల యాజమాన్యం కృషి అభినందనీయమన్నారు. కళాశాల వ్యవస్థాపకుడు మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం కళాశాల యాజమాన్యం నాణ్యమైన విద్యతో పాటు స్కిల్ డెవలప్మెంట్లో ఉత్తమ శిక్షణ అందిస్తున్నామన్నారు. విద్యా, క్రీడలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ మన్నెం అరవింద్కుమార్రెడ్డి, ప్రిన్సిపల్ కె.జయచంద్ర, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నాయుడుపేటలో నిర్వహించిన సీఎం జగన్మోహన్రెడ్డి సభలో సెల్ఫీలు తీసుకుంటున్న మహిళలు



నేటి నుంచి శ్రీకోదండ రాముని బ్రహ్మోత్సవాలు



మాడ వీధుల్లో ఊరేగింపు


తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి అత్యంత వేడుకగా ప్రారంభం కానున్నాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలకు గురువారం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేపట్టారు. రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు సేనాధిపతి ఉత్సవం, మేదినీపూజ, మృత్సంగ్రహణం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ప్రధాన అర్చకులు ఏపీ.ఆనందకుమార దీక్షితులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ ఉపయోగిస్తే చర్యలు

తిరుపతి తుడా: నగరంలో సింగిల్ యూజ్ కవర్లపై నిషేధం ఉందని, ఉపయోగిస్తే చర్యలు తప్పవని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు సూపర్ మార్కెట్లు, బట్టల దుకాణాలు, కిరాణా షాపులు, పూల అంగళ్లు, బేకరీలు, పండ్ల దుకాణాల్లో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యువ అన్వేష్రెడ్డి ఆధ్వర్యంలో శానిటరీ సూపర్ వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఇతర సిబ్బంది కలిసి 20 బృందాలుగా గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. 105 కేజీలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను సీజ్ చేశారు. రూ.40,000 జరిమానా వసూలు చేశారు.

నేడు జగ్జీవన్రామ్ జయంతి వేడుకలు

తిరుపతి కల్చరల్: అత్యంత వేడుకగా నిర్వహించనున్న బాబు జగ్జీవన్రామ్ 117వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని భవన్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వెంకటరత్నం పిలుపునిచ్చారు. గురువారం ప్రెస్క్లబ్లో ఆయన కమిటీ ప్రతినిధులతో కలిసి బాబు జగ్జీవన్రామ్ జయంతి వేడుకల ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు. బైరాగిపట్టెడలోని బాబు జగ్జీవన్రామ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి అక్కడి నుంచి బాబు జగ్జీవన్రామ్ భవన్ వరకు ర్యాలీ చేపడుతామని తెలిపారు.





క్లుప్తంగా

ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు విరాళం


టీటీడీ ఈఓ ధర్మారెడ్డికి డీడీ అందిస్తున్న సంస్థ ప్రతినిధి

తిరుపతి(అలిపిరి): భువనేశ్వర్‌కు చెందిన బల్బ్రద్ర డెవల పర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గురువారం ఎస్వీ గో సంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం అందించింది. ఈ మేరకు సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర తిరుపతిలోని పరిపాలన భవనంలో టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డికి డీడీ అందించారు.

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూ కాంప్లెక్స్‌లో 4 కంపార్ట్‌మెంట్లు నిండాయి. మంగళవారం అర్ధరాత్రి వరకు 61,087 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 22,530 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారికి కానుకల రూపంలో హుండీ ద్వారా రూ.4.34 కోట్ల ఆదాయం వచ్చింది. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. టికెట్లు లేని వారికి 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ టికెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనమవుతోంది.

ఎల్‌ఎల్‌ఎమ్ ఫలితాల విడుదల

తిరుపతి సిటీ : ఎస్వీయూ పరిధిలో ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన ఎల్‌ఎల్‌ఎమ్ నాలుగో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఆన్‌లైన్‌లో గురువారం విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ దామ్లా నాయక్ తెలిపారు. విద్యార్థులు ఫలితాల కోసం వర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

తిరుపతి కలెక్టర్‌గా ప్రవీణ్‌కుమార్



తిరుపతి అర్బన్: తిరుపతి జిల్లా కలెక్టర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రవీణ్‌కుమార్ నియమితులయ్యారు. గురువారం ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.2006 బ్యాచ్‌కి చెందిన ప్రవీణ్‌కుమార్ వివిధ జిల్లాల్లో పలు హోదాల్లో పనిచేశారు. ప్రస్తుతం ఏపీఐఐసీ ఎండీగా పనిచేస్తూ కలెక్టర్‌గా తిరుపతి బదిలీ అయ్యారు.

ముగిసిన విరించి 2కే 24

తిరుపతి సిటీ : శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో రెండురోజులుగా నిర్వహిస్తున్న విరించి 2కే24 గురువారం ఘనంగా ముగిసింది. కార్యక్రమంలో సుమారు 450మంది విద్యార్థినులు పలు పోటీలలో పాల్గొన్నారు.

ఎండల్లో ఏడి‘పింఛెన్’!

‘కష్టం తెలియకుండా పింఛన్ అందుకునే మాతో కన్నీళ్లు పెట్టించారు.. వలంటీర్ల చేతులమీదుగా ఒకటో తేదీన ఇంటి వద్దనే నగదు తీసుకునే మమ్మల్ని సచివాలయాలకు రప్పించారు.. వేకువనే డబ్బులు అందుకునే మాతో పడిగాపులు కాయించారు.. తీవ్రమైన ఎండల్లో మమ్మల్ని ఏడిపించారు.. కాటి కాళ్లు చాపుకున్న వయసులో మమ్మల్ని ఇబ్బంది పెట్టిన చంద్రబాబుకు మా ఉసురు తగులుంది.. రాబోయే ఎన్నికల్లో ప్రజా తిరస్కరణ ఎదురవుతుంది.. ఆయన అక్కసుకు మమ్మల్ని బలి పెట్టినందుకు తగిన శాస్తి తప్పక జరుగుతుంది’ అంటూ అవ్వాతాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

- పెన్షనర్లకు చంద్రగ్రహణం
- బాబు అక్కసుకు అవ్వాతాతలు బలి
- సచివాలయాల వద్ద తప్పని పడిగాపులు

ఓటుతో బుద్ధి చెబుతా



ఒకప్పుడు చంద్రబాబు పాలనలో మేము పడిన బాధలు అన్నీ ఇన్నీ కావు. ఇప్పుడు అధికారంలో లేకపోయినా మళ్లీ మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు. ఈ వయసులో సచివాలయానికి వెళ్లి పింఛన్ తీసుకోవాలంటే చాలా అవస్థగా ఉంది. ఈ ఎండలో చీర కొంగు పైన కప్పుకుని అక్కడ పడిగాపులు పడాలంటే నరకం కనిపించింది. మా ఊర్లో వీధి ప్రచారానికి వచ్చే టీడీపీ నాయకులను దీనిపై తప్పకుండా నిలదీస్తా. మా జగన్ మనవడు ముఖ్యమంత్రిగా వచ్చాక హాయిగా ఇంటి కాడనే పింఛన్ తీసుకుంటున్నాం. ఆ చంద్రబాబు మాకు వద్దనే వద్దు. ఆయనకు ఓటుతో బుద్ధి చెబుతా. కలకాలం జగన్‌బాబు పార్టీ ఉంటేనే మాకు మేలు జరుగుతుంది.

- బందిలి నాగమ్మ, గొల్లపాళెం, వాకాడు మండలం

ఉదయం నుంచి ఎదురుచూపులే; కావలి చెంగమ్మ వృద్ధురాలు; గొల్లపాళెం.



పింఛన్ కోసం సచివాలయం వద్ద గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎదురు చూస్తూనే ఉన్నా. నడవలేని స్థితిలో ఉన్నప్పటికీ పింఛన్ ఇవ్వడం ఆలస్యం చేశారు. సచివాలయంలో జనం ఎక్కువగా ఉండడం వల్ల నా వంతు వచ్చే సరికి దాదాపు 12 గంటలు పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఎప్పుడు పింఛన్ తీసుకుని ఇంటి పోవాల? ఎండకాలం బయట కాసేపు తాళలేకపోతున్నాం. అలాంటిది గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. దీనంతటికీ కారణమైన చంద్రబాబుకు మా ఉసురు తప్పకుండా తగులుతుంది. మమ్మల్ని కన్నీరు పెట్టించినందుకు ఆయన కూడా అనుభవిస్తారు.

- కావలి చెంగమ్మ, గొల్లపాళెం, వాకాడు మండలం

చంద్రబాబు వల్లే కష్టాలు



వలంటీరు నెలనెలా ఇంటికి వచ్చి పింఛన్ డబ్బులు ఇస్తా ఉండేవారు. ఆ చంద్రబాబుకు ఏం పోయేకాలమొచ్చిందో తెలియదు కానీ, వాళ్లని రానీయకుండా చేశాడు. దీంతో మా ఊరి నుంచి 20 కిలోమీటర్ల దూరంలోని వేణుంబాక సచివాలయానికి మండుటెండలో వెళ్లి పెన్షన్ తీసుకోవాల్సి వచ్చింది. మాలాంటి వృద్ధులను ఇంతగా అష్టకష్టాలు పెడుతున్న చంద్రబాబుకు ఓటమి తప్పదు. ఆయన వల్ల మాకన్నీ కష్టాలే.

- వేలూరు రమణమ్మ, తుంగమడుగు, దొరవారిసత్రం మండలం

మా శాపం తగులుతుంది



చిన్న వయసులోనే అంగవైకల్యం వచ్చింది. నడవడం చాలా కష్టం. ప్రతి నెలా మా వలంటీర్ ఇంటికే వచ్చి పింఛన్ ఇచ్చేది. ఈ నెల రాకపోవడంతో మందుల తెచ్చుకునేందుకు ఇబ్బందిగా ఉంది. పింఛన్ డబ్బులు కావాలంటే సచివాలయానికి రమ్మన్నారు. గ్రామంలో కనిపించిన వారందరినీ అడిగా నన్ను కాస్తా ఆ ఆఫీస్ వరకు తీసుకెళ్లమని. చివరకు చేసేది లేక వాకర్ సాయంతో సచివాలయానికి వెళ్లి పెన్షన్ డబ్బులు తీసుకున్నా. మాలాంటి వారిని ఇంతగా ఇబ్బంది పెట్టిన చంద్రబాబుకు పుట్టగతులు ఉండవు. మా శాపం కచ్చితంగా తగులుతుంది.

- కాకర్ల నాగరాజు, వాకాడు

ఫొటోగ్రఫీ.. వీడియోగ్రఫీపై ఉచిత శిక్షణ

చంద్రగిరి :యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ చంద్రగిరిలో ఏప్రిల్ 10వ తేదీ నుంచి 30 రోజుల పాటు పురుషులకు ఉచితంగా పొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ పి. సురేష్ బాబు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన తిరుపతి, చిత్తూరు జిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన 19 నుంచి 45 ఏళ్ల వయసు కలిగిన పురుషులు శిక్షణకు అర్హులన్నారు. కనీసం విద్యార్హత 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. శిక్షణ సమయంలో ట్రైనీస్‌కి ఉచిత భోజనం, రాను పోను ఒక్కసారి చార్జీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ అందిస్తామన్నారు. ఆసక్తిగలవారు ఆధార్, రేషన్ కార్డు జెరాక్స్ కాపీలు, 4 పాసుపోర్టు సైజు ఫొటోలతో సంస్థకి వచ్చి వారి పేరు నమోదు చేయించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, 11-48 ద్వారకానగర్ (రాయల్ విక్టరీ స్కూల్ దగ్గర) కొత్తపేట, చంద్రగిరి. ఫోన్: 79896 80587, 94949 51289, 63017 17672 సంప్రదించాలని సూచించారు.

87.92 శాతం ఫింఛన్ల పంపిణీ

- ఇప్పటి వరకు నలుగురు వృద్ధుల మృతి

తిరుపతి అర్బన్ : జిల్లాలో శుక్రవారం నాటికి 87శాతం సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. మొత్తం 2,71,477 మందికి గాను 2,38,682 మందికి రూ.72,43,66,000 అందజేశారు. మరో రెండు రోజుల్లో వందశాతం పూర్తి చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. బుధవారం పింఛన్ కోసం వచ్చి ఎండకు తాళలేక ఇద్దరు మృతి చెందడంతో సచివాలయాల వద్ద షామియానాలను ఏర్పాటు చేశారు. క్యూలో నిలబడలేక గురువారం నారాయణవనం మండలం ఏరికంబొట్టుకు చెందిన అప్ప స్వామి, ఏర్పేడు మండలంలో కురసకోల వెంకటరాజు ప్రాణాలు కోల్పోయారు. దీంతో పింఛన్ కోసం మరణించిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. వలంటీర్లను రానీయకుండా అడ్డుకున్న చంద్రబాబుపై మండిపడుతున్నారు.

సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ


మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ ధ్యానచంద్ర

తిరుపతి అర్బన్ : సార్వత్రిక ఎన్నికలను సమష్టి కృషితో సమర్థవంతంగా నిర్వహించాలని ఇన్‌చార్జి కలెక్టర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఎన్నికల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్‌కు సంబంధించి పీఓలు, ఏపీఓల పాత్ర కీలకమన్నారు. అధికారులు టీమ్ వర్క్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలకు సంబంధించి హ్యాండ్ బుక్ మేరకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ నెల 18వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత నామినేషన్లకు చేపట్టాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. నామినేషన్ వివరాలను పంచాయతీలతోపాటు గ్రామ,వార్డు సచివాలయాలు,ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రచురించాలని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్స్, ఈవీఎంలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. 12వ తేదీన ఈవీఎం ర్యాండమైజేషన్ ఉంటుందని, స్ట్రాంగ్ రూమ్ వద్ద ఈవీఎం భద్రపరచు ప్రాంతంలో తగినంత బందోబస్తు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నియోజకవర్గస్థాయిలో త్వరలో శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని వెల్లడించారు. సమావేశంలో స్మార్ట్ సిటీ జీఎం చంద్రమౌళి, డీఆర్‌ఓ పెంచల కిషోర్, ఈఆర్‌ఓలు అదితీసింగ్, కిరణ్ కుమార్, నిషాంత్‌రెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

వైభవంగా మెట్లోత్సవం


సంకీర్తనలు ఆలపిస్తూ సప్తగిరులను అధిరోహిస్తున్న అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్, అన్నమయ్య వంశస్తులు

తిరుపతి కల్చరల్ : తాళ్లపాక అన్నమయ్య 521వ వర్ధంతిని పురస్కరించుకుని టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో అలిపిరి పాదాల మండపం వద్ద గురువారం వైభవంగా మెట్లోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ ఆకెళ్ల విభీషణశర్మ మాట్లాడుతూ ధర్మమార్గంలో నడుస్తూ జీవితంలో ఒక్కో మెట్టును అధిరోహిస్తూ భగవంతుడిని చేరుకోవడమే మెట్లోత్సవం అంతరార్థమని వెల్లడించారు.పూర్వం నుంచి ఎందరో మహనీయు లు మెట్ల మార్గంలో తిరుమలకు నడిచివెళ్లి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక నుంచి విచ్చేసిన సుమారు 2వేల మందికిపైగా భజన మండళ్ల సభ్యులు, ప్రముఖ సంగీత కళాకారులు భజనల చేసుకుంటూ సప్తగిరులను అధిరోహించి స్వామి వారిని దర్శించుకుంటారని వివరించారు. ఈ క్రమంలో శుక్రవా రం సాయంత్రం తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో సప్తగిరి సంకీర్తనల గోష్ఠిగానం ఉంటుందని తెలిపారు. ఈ మేరకు అలిపిరి పాదాల మండపం వద్ద అన్నమాచర్య వంశీయులు ముందుగా మెట్ల పూజ నిర్వహించారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సప్తగిరి సంకీర్తనల గోష్ఠిగానం చేపట్టారు. కార్యక్రమంలో శ్రీగోవిందరాజస్వామి ఆలయ డిప్యూటీ ఈఓ శాంతి, అన్నమాచార్య వంశీయులు తాళ్లపాక హరినారాయణాచార్యులు పాల్గొన్నారు.

ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం


సుగంధ ద్రవ్యాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు

తిరుపతి కల్చరల్ : శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో ఈనెల 9వ తేదీ ఉగాదిని పండుగను పురస్కరించుకొని గురువారం ఉదయం ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. అందులో భాగంగా తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్ర నామార్చన చేపట్టారు.

అనంతరం గోవిందరాజస్వామివారి సన్నిధి, పార్థసారథిస్వామివారి సన్నిధి, ఆండాళ్ అమ్మవారు, కల్యాణ వేంకటేశ్వరస్వామి, శ్రీపుండరీకవల్లి ఆలయ ప్రాంగణం, గోడలు, పై కప్పు, పూజా సామాగ్రి తదితర వస్తువులను పవిత్రజలాలతో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలతో ఆలయం అంతటా ప్రోక్షణం చేసి, భక్తులను స్వామివారి సర్వదర్శనానికి అనుమతించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ శాంతి, ఏఈఓ మునికృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ మోహన్‌రావు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ పాల్గొన్నారు.

నవోదయ ఫలితాల్లో విశ్వం విద్యార్థుల ప్రభంజనం

- ఎంపికైన 39 మంది విశ్వం విద్యార్థులు


ఉత్తమ ప్రతిభతో సీట్లు సాధించిన విద్యార్థులు

తిరుపతి కల్చరల్: జాతీయ స్థాయిలో 2024-25 విద్యా సంవత్సరానికి జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ పరీక్ష ఫలితాల్లో విశ్వం విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో ప్రభంజనం సృష్టించినట్లు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, విశ్వం విద్యాసంస్థల అధినేత ఎన్.విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. ఈ ఫలితాల్లో పి.గంగా జైదీప్‌రెడ్డి, లాస్య, ఎన్.లిఖిత, పి.ఉదయశ్రీ, జి.లక్ష్మి, ఎన్.కేతన్ భాస్కర్, ఎన్.జ్యోత్స్న, ఏ.గౌతంకుమార్, హేమంత్, కేతన్ తదితర 39మంది విశ్వం విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో నవోదయ పాఠశాలల్లో సీట్లు సాధించడం గర్వకారణమని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విశ్వం విద్యాసంస్థల అధినేత ఎన్.విశ్వనాథ్‌రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్‌రెడ్డి, కరస్పాండెంట్ ఎన్.తులసీ విశ్వనాథ్ అభినందించారు. ఎన్.విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ గత 34 ఏళ్లుగా సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు, ర్యాంకులను విశ్వం విద్యార్థులు సాధిస్తున్నట్లు తెలిపారు.

24.74లక్షల పట్టివేత


సీజ్ చేసిన నగదును చూపుతున్న సీఐ జయనాయక్

తిరుపతి క్రైమ్ : తిరుపతి నగరంలోని చిన్న బజారు వీధిలో గురువారం వెస్ట్ పోలీసులు, ఎలక్షన్ స్క్వాడ్ అధికారులు సరైన పత్రాలు లేని రూ.24.74లక్షల నగదు సీజ్ చేశారు. సీఐ జయనాయక్ మాట్లాడుతూ భారీగా నగదు తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో దాడి చేశామన్నారు. బంగారు వ్యాపారి మోహన్ రెడ్డి అనే వ్యక్తి వద్ద నుంచి ఎలాంటి రశీదులు లేని నగదును స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. నగదును ట్రెజరీలో డిపాజిట్ చేసినట్లు చెప్పారు. పట్టుబడిన నగదును సరైన ఆధారాలు చూపించి కోర్టు ద్వారా తీసుకోవాలని మోహన్‌రెడ్డికి తెలిపినట్లు వివరించారు.

పకడ్బందీగా నివేదికలు

తిరుపతి అర్బన్: ఎన్నికలకు సంబంధించి పకడ్బందీగా నివేదికలు ఇవ్వాలని ఇన్‌చార్జి కలెక్టర్ ధ్యానచంద్ర తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఎస్ఎంఎస్ సీజర్ వివరాలు నగదు, లిక్కర్, డ్రగ్స్ తదితర అంశాలకు సంబంధించి సమన్వయంతో నివేదికలు ఇవ్వాలని కోరారు. సీజ్ చేసిన నగదుకు సరైన ధ్రువపత్రాలు ఉంటే తిరిగి ఇచ్చేందుకు త్రీమెన్ కమిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. సమావేశంలో నోడల్ అధికారులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయండి

చంద్రగిరి: ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ రామయ్య అన్నారు. గురువారం సాయుధ బలగాలతో చంద్రగిరి పోలీసులు కవాతు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు–2024 నేపథ్యంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాల మేరకు చంద్రగిరి సీఐ రామయ్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని భీమవరం, చిన్న రామాపురం, పాతపాటివారిపల్లి, శేషాపురం, కందులవారిపల్లి, రంగంపేట గ్రామాల పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లను చైతన్యవంతులను చేస్తూ కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎస్ఐ అనిత, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి



మోహిత్‌రెడ్డికి ఓటు వేయాలంటూ కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గంలో కులం, మతం, ప్రాంతం, పార్టీ అన్న తేడా లేకుండా చేసిన సంక్షేమం, అభివృద్ధిని ఆదరించాలని ప్రజలను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి కోరారు. ప్రతి ఒక్కరికీ మంచి చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బిడ్డ మోహిత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వండి.. తండ్రికి తగ్గ తనయుడిగా జగనన్న పాలనలో మరోసారి అందరికీ మంచి చేయడానికి మీ ముందుకు వచ్చాడు.. ఆదరించి ఆశీర్వదించండి అంటూ ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలో మీతోనే మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చెవిరెడ్డి లక్ష్మికి ఘన స్వాగతం లభించింది. కష్టాల్లో ఉన్న వారికి మంచి చేయడం మాత్రమే తెలిసిన మోహిత్‌రెడ్డిని మీ ఇంటి బిడ్డగా ఆదరించాలన్నారు. గత ఐదేళ్లుగా గ్రామంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రతి లబ్ధిదారుకు వివరించారు. సంక్షేమ సారథి జగనన్నకు మరోసారి అవకాశం ఇస్తే పేదరికం లేని సమాజాన్ని నిర్మిస్తారన్నారు. చంద్రగిరి నుంచి చెవిరెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అభివృద్ధి కొనసాగించే వీలుంటుందని వివరించారు. ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా అందరికంటే ముందుగా వచ్చి ఆదుకునే గొప్ప గుణం కలిగిన వ్యక్తిగా మోహిత్‌రెడ్డి ప్రజలందరి హృదయాలలో చోటు దక్కించుకుంటారని స్పష్టం చేశారు. మే 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అతి పెద్ద మెజారిటీతో మోహిత్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



తుమ్మలగుంటలో ప్రచారం నిర్వహిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

వైభవంగా పుష్పయాగ మహోత్సవం

చంద్రగిరి: జాజులు, సంపెంగలు, తామరలు, కలువలు, మల్లెలు, పారిజాతాలు, చామంతులు, గన్నేరు, నందివర్ధనాలు, మందారాలు, దేవదారు, పొగడ, సురపొన్నలు, మొగిలిరేకులు తదితర సుగంధాలు వెదజల్లే నాలుగు టన్నుల పుష్పాలు, మరువం, దవనం, బిల్వం, తులసి, కదిరిపచ్చ, పన్నీరు పత్రాలతో శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారికి శుక్రవారం పుష్పార్చన చేశారు. సాయంత్రం నేత్ర పర్వంగా జరిగిన పుష్పయాగం వీక్షించి భక్తులు తరించారు. ఇటీవల జరిగిన బ్రహ్మోత్సవాల్లో తెలిసీతెలియక జరిగిన దోషాల ప్రాయశ్చిత్తం కోసం టీటీడీ పుష్పయాగం నిర్వహించింది. శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో శుక్రవారం సాయంత్రం పుష్పయాగం అంగరంగ వైభవంగా జరిగింది. వేకువ జామున స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్యకైంకర్యాలను నిర్వహించారు. ఉదయం 7 నుంచి 10 గంటలకు యాగశాలలో ప్రత్యేక హోమ పూజలను నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఉదయం 11గంటలకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం దాతలు సమర్పించిన పుష్పాలకు కల్యాణ మండపంలో ప్రత్యేక పూజలను నిర్వహించి, ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటలకు వరకు వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పాలు, పత్రాలను స్వామివారికి అర్చకులు సమర్పించారు. ఆలయ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, గార్డెన్ మేనేజర్ జనార్దన్‌రెడ్డి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, ఆలయ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.



పుష్పయాగంలో భక్తులకు దర్శనమిస్తున్న స్వామి, అమ్మవార్లు

లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

పాకాల: రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొన్న ఘటనలో వ్యక్తి రెండు కాళ్లకు తీవ్రంగా గాయాలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. గురువారం స్థానికులు తెలిపిన వివరాల మేరకు పదిపుట్లబైలు పంచాయతీ పెరుమాళ్లగుడిపల్లి గ్రామానికి చెందిన సురేంద్ర చిత్తూరు–కర్నూలు జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా దామలచెరువు వైపు వెళుతున్న లారీ ఢీకొంది. ఈ ఘటనలో సురేంద్ర రెండు కాళ్లకు తీవ్రంగా గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రామాలయంలో హుండీ ధ్వంసం

పాకాల: గుర్తుతెలియని దుండగులు హుండీని ధ్వంసం చేసి నగదును అపహరించిన సంఘటన మండలంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. గురువారం స్థానికులు తెలిపిన వివరాల మేరకు దామలచెరువు పంచాయతీ పత్తిపాటివారిపల్లి రామాలయంలో గుర్తుతెలియని దుండగులు హుండీని ధ్వంసం చేసి, నగదును అపహరించారు. అలాగే స్థానిక గ్రామంలో తాళాలు వేసి ఉన్న 3 ఇండ్లలో తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారన్నారు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులుకు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

9న ఉగాది వేడుకలు

చంద్రగిరి(తిరుచానూరు): సిరులతల్లి తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో ఏప్రిల్ 9వ తేదీన ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, మధ్యాహ్నం 3 నుండి 4 గంటల వరకు శ్రీ కృష్ణస్వామి ముఖ మండపంలో అమ్మవారి ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించనున్నారు. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు పుష్ప పల్లకిలో అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. రాత్రి 8 నుండి 8.30 గంటల వరకు పంచాంగ శ్రవణం నిర్వహించనున్నారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటించాలి

తిరుపతి అర్బన్: ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలను అంతా తప్పకుండా పాటించాలని చంద్రగిరి ఈఆర్ఓ, తిరుపతి ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి వెల్లడించారు. గురువారం ఆయన తిరుపతి ఆర్డీఓ కార్యాలయంలో చంద్రగిరి నియోజకవర్గం రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ అందుబాటులోకి తీసుకొచ్చిన యాప్‌లను అంతా సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. పారదర్శక ఎన్నికలు నిర్వహించడానికి తాము అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. రాజకీయ పార్టీల నేతలు పూర్తి సహకారం అందించాలని కోరారు.